# ప్రయత్నం

సువర్ణ

**చాలా ఆసక్తిగా టీవీ చూస్తుంటే సడన్‌గా ఛానల్ మారింది. చాలా కోపంగా పక్కకు తిరిగి చూస్తే నిఖిల్ వెంటనే పెట్టింది స్పోర్ట్ ఛానల్. నిఖిల్ ఛానల్ మార్చు. నేను వార్తలు చూస్తున్నాను అని చాలా కోపంగా చెప్పాను. "ఉండమ్మా మంచి మ్యాచ్ వస్తోంది. చాలా రోజుల తరువాత ఇండియా గెలిచేస్తోంది" అన్నాడు.**

నేను వాడి వైపు చుస్తూ ఇంకేదో అనబోయే లోపే, "ఐనా అమ్మా మీకు ఈ న్యూస్ ఎందుకమ్మా? చిట్టి చిట్కాలు, ఘుమఘుమ లు లాంటివి చూడొచ్చు కదా!" అని నాకు మళ్లీ మాట్లాడే అవకాశం ఇవ్వకుండా చాలా నిమగ్నమైపోయి మ్యాచ్ చూస్తూ కూర్చున్నాడు. ఇవ్వాళ మధ్యాహ్నం ప్రశాంత్ భోజనానికి వచ్చినప్పుడు, "ఇవ్వాళ ఇన్ని రాజీనామాలు చేశారు కదా మంత్రులు, గవర్నమెంట్ వుంటుందంటారా?" అని అడిగితే, "నీకెందుకురా అవన్నీ? హాయిగా ఏ సినిమానో, సీరియల్సో చూడక. ప్రతి ఛానల్‌లో వచ్చే వార్తలు చూసి ఏం లాభం? అనవసరంగా బుర్రపాడు చేసుకోకు.ఇంతకీ ఏం కూర?..." ఇలా సాగింది సంభాషణ. ఎందుకో శుభలగ్నంలో ఆమని డైలాగు గుర్తొచ్చింది. "అబ్బ నోట్లో పంచదార పోసుకున్నట్లు ఎంత తీయగా పిలు స్తారో?" ఇంతకు ముందైతే ఎంత ప్రేమో నేనంటే అని తెగ మురిసిపోయేదాన్ని. కానీ ఇల్లు - పిచ్చి కబుర్లు తప్ప చుట్టూ ఏం జరుగుతోంది? దేశంలో ఏం జరుగుతోంది లాంటివి మాట్లాడుతుంటే ఎవ్వరికీ నచ్చటం లేదు. అదేమంటే నీకు యుపిఎస్‌సి పరీక్షలకి టైం అయిపోయిందిరా అని నవ్వుతున్నారు. ఇంతలేడు నా 'పుత్రుడు' చిన్నాడులే అని సరిపెట్టుకుందామన్నా పెద్ద డైలాగులు కొట్టేస్తున్నాడు, వాళ్ల నాన్నలాగా!

ఒక్కోసారి అనిపిస్తుంది తప్పు చేశానేమో చదువుకొని అని. మరి ఇంట్లో కూర్చుని, వాళ్ళు ఆఫీస్‌కి, స్కూల్‌కి వెళ్ళాక ఏం చెయ్యాలో తోచలేదు. మొదట్లో టీవీ అంటే ఆసక్తిగా చూసేదాన్ని, కానీ రానురానూ ఇక ఇంతకంటే వేరే వ్యాపకం లేదా అని కొంచెం దిగులేసింది. ప్రశాంత్ ఎం.ఏకి ఆప్లై చేయమని, చదువుకుంటే మంచి 'కాలక్షేపం' అవుతుంది అని చెప్తే అది పూర్తి చేశాను. ఏంటో రెండేళ్లు టైం తెలియకుండా గడిచిపోయాయి. ఒక రోజు బాబు స్కూలుకి వెళ్తే "మార్కులు తగ్గుతున్నాయండీ, కుదిరితే ట్యూషన్‌కి పంపించండి" అని వాళ్ళ టీచర్ చెప్పారు. నాకే సిగ్గేసింది. నాచదువులో పడి వీడిని అస్సలు పట్టించుకోవటం లేదు అనిపించింది. "నిఖిల్ బుక్స్ తీసుకురా!" అంటే, "అమ్మా ట్యూషన్‌కే వెళ్తాను. నువ్వు చెప్తే మంచి మార్కులు రావు" అన్నాడు. నిర్ఘాంతపోయి వాడి వంక చూస్తున్న నేను, "నీకేం తెలుసురా? వాడిది సిలబస్ పెరిగింది. ట్యూషన్‌కి పంపటమే మంచిది. మరి నాకు టైం వుండదు కదా!" అన్న ప్రశాంత్ సమాధానం విని ఖిన్నురాలినై అలాగే వుండిపోయాను. అంటే నాకు రాదు, తనకి వచ్చు. మరి తన భాషలో నాది కాల క్షేపం చదువు కదా? అమ్మో! అమ్మో ! వుండే కొద్ది నాది కూడా వంటింటి కుందేలు బతుకైపోతుందని భయం వేస్తోంది. నేను చదువు చెప్పటానికీ, వార్తలు చూడటానికీ, ఆఖరుకి ఇంగ్లీషులో పొరపాటున మాట్లాడటానికి కూడా పనికి రాను. "మన భాషలో మాట్లాడరా!" అంటే "అమ్మో, మన భాషంటే ఎంత అభిమానమో అని మురిసిపోయిన పిచ్చిరోజులూ వున్నాయి. కానీ ఇప్పుడు మాత్రం ఇదేంటీ? నేను మాట్లాడితే పరభాష, తను మాట్లాడితే కాదా అని ఆలోచన వస్తోంది. "Ignorance is bliss"



అమ్మో! మళ్ళీ నేను చదువుకోవటం వల్ల అమాయకత్వం కూడా ఒక వరమే అని తెలిసిపోయింది. కానీ అది మరీ నిజం. ఈ ప్రశ్నలూ, ఆలోచనలూ లేనప్పుడు ప్రశాంతంగా వుంది. కానీ ఇప్పుడు????

ఈ మధ్య నిఖిల్ కూడా ప్రతిదానికీ, "అమ్మా నాకు అది చేసిపెట్టు, ఇది కుట్టిపెట్టు, ఇలా సర్దిపెట్టు"లాంటివి చెప్తున్నాడు. వాళ్ళ నాన్నని మాత్రం, నాన్నా ఇది కొని పెడతావా? ఇది ఎక్స్‌ప్లెయిన్ చేస్తావా? అని అడుగుతున్నాడు. అక్కడేమో పరిమిషన్లు, ఇక్కడేమో ఆర్డర్లు. చాలా కోపం వచ్చింది. అసలు వీళ్ళకి ఆడవాళ్ళంటే ఇలా ఉండాలి అని ఎవరు నేర్పిస్తారో అనే సందేహం వచ్చింది. ఒకసారి వాడి పుస్తకాలన్నీ చూశాను. వట్టి ఇంగీషు, తెలుగు పుస్తకాలలో మాత్రమే మనుషులు, కథలూ వున్నాయి. అవే చూశాను. వున్న పాఠాలలో చాలా తక్కువగా వాటిలో ఆడవాళ్ల పాత్రలు వున్నాయి. అవి కూడా Mrs (శ్రీమతి) అని వాళ్ళాయన పేర్లు! అంటే భర్త పేరు తప్పితే ఆమెకి ఒక పేరు వుంటుంది అనే విషయం కూడా పిల్లలు మర్చిపోయేలాగా చేస్తున్నాయన్న మాట పుస్తకాలు. ఈ పుస్తకాలు వీళ్లకు రాసిన వాళ్ళని తిట్టాలనిపించింది. ఇదేనా పుస్తకాల ద్వారా నేర్పించేది? ఆడవాళ్ళ ఉద్యోగం అంటే టీచరూ, నర్సూ. అమ్మ అన్నం వండుతుంది, పెడుతుంది. నాన్న చదువు చెబుతారు, బయటికి తీసుకు వెళ్తారు.

మరి వీళ్ళు ఇంతకంటే వేరే ఎందుకు ఆలోచిస్తారు? ఇంకేం మాట్లాడతారు? అవన్నీ ఆలోచించేసరికి ఆవేశం ఆపుకోలేక ఆ పుస్తకాలు రాసినాయన్ని వెళ్ళి అడిగేశాను. చాలా చిరాగ్గా మొహంపెట్టి, "ఏంటమ్మా మీరు? స్త్రీ ఈ రంగంలో ఇలా వుంది అనో అలా వుండాలి అనో మేము రాశామనుకోండి, ఏంటండీ మీరు నేర్పించేది? ప్రస్తుతం వున్న సమాజం ఇలా వుంది. ఇలా అబద్దాలు రాసి పిల్లల్ని ఎన్నాళ్ళు మభ్యపెడతారు? రేపు వాళ్ళు చదివింది నిజమో, చూస్తున్నది నిజమో అర్థంకాక అటూ ఇటూ కాకుండా పోవటానికా? అని అడుగుతారు. సరేలే అని అన్నీ నిజాలు రాస్తే ఇలా రాశారేంటి అని అడిగితే నేనేం చెప్పగలను? పోనీ మీరే చెప్పండి ఎలా రాయమంటారు?" అని ఆయనను అడిగేసరికి నోరు పెగలక ముఖం వేలాడేసు కొని ఇంటికి తిరుగు ముఖం పట్టాను.

ఇదే తంతు సినిమాలలో కూడా! మొగుడు ఎలా చేసినా వాడి మార్పు కోసం ఎదురుచూస్తూ, ఏదో పొరపాటున వాడికి బుద్ధి వచ్చి మంచిగా మారితే అబ్బ! ఎంత బాగా చేసిందో, ఎంత బాగా తీశారో అంటారు. పెళ్ళి తప్ప ఆడపిల్లలకి వేరే జీవిత లక్ష్యాలు వుండవు. ఒకవేళ ఎప్పుడైనా భర్త నుంచీ భార్య విడిపోయి వెళ్ళిపోతే ఎప్పుడూ చివరికి వచ్చి భర్త కాళ్ళు పట్టుకుంటుంది భార్య. అక్కడ తప్పు ఎవరిదీ అన్న ప్రశ్నరాదు. కానీ ఇది వెళ్ళి కథ రాసిన వాళ్ళనో, సినిమా తీసిన వాళ్ళనో అడగలేం కదా? అడిగినా మీరు చూస్తున్నారు. మేం తీస్తున్నాం అంటారు. అందుకే అంత శ్రమ తీసుకోలేదు.

మరీ పని లేక ఇలాంటి ఆలోచనలు ఎక్కువ అవుతున్నాయేమో అనిపించింది. ఇక లాభంలేదని ఉద్యోగాల వేటలో పడ్డాను. "నాకు ఉద్యోగం వచ్చిందోచ్!" అంటూ చాలా ఆనందంగా చెప్పాను ప్రశాంత్‌కి. అపాయిమెంట్ ఆర్డరు ఇంటికి వచ్చిన రోజు "ఎందుకురా నీకు అంత శ్రమ? చక్కగా ఇంట్లో కూర్చోక"అని అంటే ఎలా సమాధానం చెప్పాలో, అది ప్రేమ అని పొంగి పోకుండా నాకు కొంత స్వేచ్ఛ కావాలి లాంటివి కొంచెం గట్టిగా చెప్పి కాదు అనకుండా చేయాలి అనుకున్నాను. కానీ దానికి వ్యతిరేకంగా "అలాగా? కంగ్రాట్స్‌రా! మరి మాకు పార్టీ ఎప్పుడు ఇస్తావు?" అని అడిగేసరికి ఉబ్బితబ్బిబ్బైపోయి, తెగ ఆనందపడిపోయి, ప్రశాంత్‌ని అలా ఊహించుకున్నందుకు సిగ్గుపడి, పశ్చాత్తాపడి మరో ఆలోచన చేయకుండా ఉద్యోగంలో చేరిపోయాను.

"హలో సంధ్యా! నేను పల్లవీని! నీకు ఇవ్వాళ ఆఫీసులో చెప్పటం మర్చిపోయాను. ఎప్పుడూ స్త్రీకి స్వేచ్ఛ కావాలీ, గౌరవించబడాలి, లాంటివి చెప్తూ వుంటావుగా, సిటీ ఆడిటోరియంలో "స్త్రీ స్వేచ్ఛ" అనే అంశం మీద ఒక వర్క్ షాప్ జరుగుతుందట. రేపు పది గంటలకి మొదలవుతుంది. నాకు తెలిసినావిడ అందులో పాల్గొంటుంది. నువ్వు కూడా వెళ్తావా? అని అడిగింది పల్లవి. మరి నన్ను పీడించే ప్రశ్నలకు, నా స్థితికి సంబంధించిన కొన్ని అనుమానాలకు ఏమన్నా పరిష్కార మార్గం దొరుకుతుందేమో అనిపించింది.

ఆ రోజు ఆదివారం ప్రతి ఆదివారం చేసే సర్దుకోవటాలు, క్లీనింగ్ లాంటివి పక్కన పెట్టి, వంట చేసి అన్నీ టేబుల్ మీద సర్దేసి (రోజులాగా) ప్రశాంత్ అనుమతితో అక్కడికి వెళ్ళాను, అబ్బ ప్రశాంత్ ఎంత మంచివాడో! అని మురిసిపోతూ. కానీ నా ఊహల్ని తారుమారు చేస్తూ ఆ వర్క్‌షాప్ నా ఆలోచనలకి భిన్నంగా వుంది.

"గుడ్ మార్నింగ్ సంధ్యా! వర్క్‌షాప్ ఎలా వుంది?" అంటూ మరుసటి రోజు ఆఫీసులో పల్లవి పలకరించినా నేను మౌనంగా నా పని నేను చేసుకోవటంతో తాను చిన్నబుచ్చుకొని వెళ్ళిపోయింది. కొన్ని రోజుల తరువాత "ఏంటీ సంధ్యా! వారం రోజుల నుంచీ చూస్తున్నాను అసలు నాతో మాట్లాడటం లేదు. ఏమయ్యింది? ఎనీ థింగ్ రాంగ్?" అని తాను కొంచెం బతిమిలాడుతున్నట్లు అడిగింది. "ఏమీ లేదు కొంచెం పని ఒత్తిడి వల్ల అంతే" అంటూ చాలా క్లుప్తంగా జవాబు చెప్పి నా పనిలో నేను నిమగ్నమైపోయాను. నా ప్రవర్తన అర్థం కాక ఆలోచిస్తూ వెళ్ళిపోయింది పల్లవి.

"సంధ్యా త్వరగా కానివ్వరా! టైం అయిపోతుంది. అవతల అందరూ వచ్చేసి వుంటారు. మనం లేటుగా వెళ్తే బాగోదు" అంటూ హడావిడి చేస్తున్నాడు ప్రశాంత్. వాళ్ళ ఆఫీసులో ఫ్యామిలీ గెట్ టు గెదర్ పెట్టుకున్నారట. ఐతే నిఖిల్ చదువు పాడు చేయటం ఇష్టం లేక, "వాడిని ట్యూషన్‌కి వెళ్ళనివ్వు. రాగానే తినటానికి టేబుల్ మీద పెట్టేసి వుంచు. మనం కూడా త్వరగానే ఇంటికి వచ్చేద్దాం అంటే నేను ఆ పనిలో వున్నాను. నేను ఏం వేసుకోవాలో తనే రెడీ చేసి పెట్టాడు. ఒక ఐదు నిముషాలు ఆలస్యంగా చేరుకున్నాం. చాలా పెద్ద కంపెనీ అవ్వటం వల్ల అక్కడ చాలామంది వున్నారు. "మీట్ మై వైఫ్ సంధ్య" అంటూ నా ఉద్యోగం, చదువు అన్నీ చెప్తూ అందరికీ పరిచయం చేశాడు. వాకు ఇష్టం లేకపోయినా ప్రశాంత్ చెప్పినట్లు తయారు అయినందుకు అందరూ నన్ను మెచ్చుకోలుగా చూశారు. ఇంటికి వచ్చేసరికి నిఖిల్ అన్నం తినకుండా పడుకున్నాడు. బాబుని లేపి అన్నం తినిపించాను. ఇక ఆ రోజు జరిగిన వాటి గురించి ఆలోచించే ఓపికా తీరికా లేకపోవటంతో నిద్రపోయాను.

** ** **

"కొత్త పుస్తకాలు వచ్చాయి మేడమ్, తీసుకుంటారా?" అని అడిగాడు లైబ్రేరియన్. అంతకు ముందు తీసుకున్న పుస్తకాలు ఇచ్చేసి వచ్చిన వాటిలో నాకు నచ్చినవి తీసుకొని వచ్చేశాను. ఆఫీసులో కొంచెం పని ఒత్తిడి తగ్గటంతో ఈ మధ్య కొంచెం ఎక్కువ టైమ్ చదువుతున్నాను. వాటివల్ల నాకు మంచి జరిగిందా, చెడు జరిగిందా అనేది నేను తేల్చి చెప్పలేను.

**పల్లవీ,**

ఎలా వున్నావు? ఆఫీస్ ఎలావుంది? ఏంటీ ఇన్ని రోజుల నుంచీ కనీసం ఫోనైనా లేకుండా ఇప్పుడు ఇంత పెద్ద ఉత్తరం ఏంటీ అని ఆశ్చర్యపోతున్నావా? చాలారోజులుగా నీతో చెప్పాలనుకున్న విషయాలు ఎందుకో చెప్పేకంటే రాస్తే బావుంటుందేమోనని ఈ ఉత్తరం రాస్తున్నాను. కొంచెం ఓపిగ్గా చదువుతావు కదూ?

**వాళ్ళు మనకు కొంచెం స్వేచ్ఛ ఇవ్వాలనీ వ్యక్తిగా మనల్ని గుర్తించాలనీ చాలాసేపు వాదించాను గుర్తుందా? కానీ నాకు అవేవీ నచ్చలేదు. ఆయన నిన్ను బయటకు తీసుకు వెళ్ళినందుకు నీకు కలిగిన ఆనందం ఈ చిన్న అసౌకర్యాన్ని కప్పేసింది. ఈ మధ్యే తరచి చూసుకుంటుంటే అర్థమయ్యింది నా పరిస్థితికీ నీదానికీ పెద్ద తేడా లేదని.**



పల్లవీ, మొదటిసారి నువ్వు, మీ వారు బయటికి వెళ్ళినప్పుడు ఆయన నీ చేత నీకు ఇష్టం లేకపోయినా బలవంతాన ఒక వెరైటీ తినిపించారనీ, ఆ టేస్ట్ నీకు నచ్చకపోయినా తినేశావనీ చెప్పినప్పుడు నేను నీ అభిప్రాయాలను, ఇష్టాఇష్టాలను ఆయన గౌరవించాలనీ, అలా నువ్వే చేసుకోవాలనీ చెప్పాను. వాళ్ళు మనకు కొంచెం స్వేచ్ఛ ఇవ్వాలనీ వ్యక్తిగా మనల్ని గుర్తించాలనీ చాలాసేపు వాదించాను గుర్తుందా? కానీ నాకు అవేవీ నచ్చలేదు. ఆయన నిన్ను బయటకు తీసుకు వెళ్ళినందుకు నీకు కలిగిన ఆనందం ఈ చిన్న అసౌకర్యాన్ని కప్పేసింది. ఈ మధ్యే తరచి చూసుకుంటుంటే అర్థమయ్యింది నా పరిస్థితికీ నీదానికీ పెద్ద తేడా లేదని.

నువ్వు చెప్పిన వర్క్‌షాప్‌కి వెళ్ళాను. అక్కడ ఆడవాళ్ళు వంటింట్లోకి వెళ్ళకూడదు? మగవాళ్ళు చేసే ప్రతి పనిలోనూ స్వార్థం వుంది! పిల్లల్ని మనమే ఎందుకు పెంచాలీ.... లాంటి ప్రశ్నలు వేసి దాని మీద అందరి అభిప్రాయాలూ అనుభవాలూ చెప్పారు. నాకు నా ఇల్లు, పిల్లలూ, ప్రశాంత్ కావాలి. నేను అంత పిచ్చి "స్వేచ్ఛ" కోరుకోవటం లేదు. ఈ చిన్న విషయం కూడా నీకు తెలీదా అనిపించింది. మొదట్లో అక్కడికి వెళ్ళమని నువ్వు నాకు చెప్పినందుకు కోపం వచ్చింది. కానీ నీకు మాత్రం ఏం తెలుసు అక్కడ ఏం జరుగుతుందీ అనేది?

మా ఇంట్లో నేను ఎంత స్వేచ్ఛగా వున్నానో, ప్రశాంత్ నన్ను ఎంత బాగా చూసుకుంటున్నాడో అనుకునేదాన్ని. అన్నీ చూడటానికీ, చెప్పటానికీ బావుండేవి కానీ ఎక్కడో అసంతృప్తి వుండేది. ఎందుకో, ఎవరి వల్లో, దేనివల్లో అర్థం చేసుకోవటానికి నేను చాలా శ్రమపడవలసి వచ్చింది. ఆఫీసులో పని చాలా తక్కువ వుండటంతో ఈ మధ్య పుస్తకాలు కథలు చదవటం మొదలుపెట్టాను. అయితే ఎప్పటి నుంచో నన్ను వెంటాడుతున్న "ఆడవాళ్ళంటే ఇలా వుండాలి! అనే అభిప్రాయం ఎక్కడ పుట్టింది?" అన్న ప్రశ్నకి సమాధానం దొరుకుతుందేమో అన్న ఆశ కూడా వుంది. చలంగారితో మొదలుపెట్టి ఓల్గా వరకు కొన్ని (చాలా తక్కువ అని చెప్పుకోవాలి) చదివాను. రంగనాయకమ్మ గారి జానకి విముక్తి-1 చదివినప్పుడు నువ్వు గుర్తొచ్చావు. ఇంగ్లీషులో Daughters of Independence, Status of women in India-Report, Room of one's own, Second sex లాంటివి చదివాను. చాలా పాతవే అయినా నాకు అన్నీ చాలా కొత్తగా అనిపించాయి. కొన్ని చదువుతుంటే నా పరిస్థితి చాలాచాలా చాలా మెరుగనీ, కొన్ని మనకు అన్వయించుకోలేనివనీ, కొన్ని అసలు సమస్య లేనిచోట సమస్యగా ఊహించుకుంటున్నారనీ అనిపించింది. అయితే ఇలా సాధారణీకరణ చేసిన సిద్ధాంతాలకంటే మనకేం కావాలో అది అర్థంచేసుకోవటం చాలాముఖ్యం. అందుకే చదవటం ఆపేశాను.

ఒకరోజు "సంధ్యా, ఈ చీర బావుందా? ఆయన నన్ను ఓ షాపుకి తీసుకువెళ్ళారు. ఇది నచ్చింది అని చెప్పగానే రేటెక్కువైనా కొనిపెటేశారు" అని చాలా ఆనందంగా చెప్పిన నిన్ను చూస్తే బాధేసింది. "ఏంటి తను? తన జీతం అంతా ఆయనకే ఇస్తుంది కదా! మరి ఆయన కొనిపెట్టం ఏంటీ" అనుకున్నాను. నీతో అంటే మళ్ళీ ఏ సెమినార్‌కి వెళ్ళమంటావోనని భయం వేసింది. నీ గురించే ఆలోచిస్తూ కూర్చున్నాను. అప్పుడు గుర్తొచ్చింది నాకు ప్రశాంత్ వాళ్ళ ఆఫీసులో పార్టీ వుందని తను నాకు చాలా ఖరీదైన చీర కొన్నందుకు నేను సంతోషపడ్డ విషయం.

మరుసటి రోజు "సంధ్యా నా పర్సు నిల్ రా! కొంచెం అప్పుపెడతావా?" అంటే చాలా సంతోషంగా నా దగ్గర వున్న డబ్బులన్నీ ఇచ్చేశాను. మరుసటి రోజు పార్టీలో నన్ను, నా ఉద్యోగాన్ని చదువుతో సహా పరిచయం చేస్తున్నప్పుడు ఆ కళ్ళలో గర్వం, నేను ఇంగ్లీషులో మాట్లాడుతున్నప్పుడు, నన్ను ఎవరైనా మెచ్చుకున్నప్పుడూ ఆ కళ్ళలో మెరుపు... ఇవన్నీ అప్పుడు గ్రహించే స్థితిలో లేను. ఇప్పుడు అర్థమౌతోంది. నేను తన పక్కన షోకేసులో బొమ్మలాగా తన హోదాకి మెరుగుదిద్దటానికి పనికి వస్తాను. అందుకని, నేను చదువుకోవటానికి, ఉద్యోగం చెయ్యటానికి తనకి ఎటువంటి అభ్యంతరమూ లేదు. నేను ఎక్కడికి

వెళ్ళినా, ఏంచేసినా ఎవరివి వాళ్ళకి అందేలా, ఎవ్వరు ఇబ్బంది పడకుండా చూస్తాను కాబట్టి నాకు దేనికీ అభ్యంతరం పెట్టరు. అప్పుడు అర్థమయ్యింది నా అశాంతికీ అసహనానికీ మూలం ఏమిటో. నేను చెప్పిన వాళ్ళు మనకి స్వేచ్ఛ ఇవ్వాలి" అన్నమాటే తప్పు. ఎందుకంటే అప్పటికి మన స్వాతంత్ర్యం మొత్తం వాళ్ళ చేతుల్లో వుంది కాబట్టి మనం అది వాళ్లను అడిగి వాళ్ళ అంగీకారంతో మనం బయటకి వస్తాం. మరి అది కూడా వాళ్ళను అర్థిస్తాం కాబట్టి వాళ్ళ అహం దెబ్బతినకుండా మనకి వరం ఇచ్చినట్టు ఇచ్చే స్తారు. అదే వాళ్ళని అడగ కుండా మన నిర్ణయాలు మనం తీసుకుంటే?????

మన చేతులతో మనం మన దేశాన్ని బ్రిటిషు వాళ్లకి అప్పచెప్పి, అది తప్పని గ్రహించి తిరుగుబాటు చేయ టానికి ఒక శతాబ్దం. మళ్ళీ స్వాతంత్ర్యం పొందటానికి మరో శతాబ్దం పట్టింది. మరి మనం ఇంకా ఏది తప్పో ఏది ఒప్పో తెలుసుకునే స్థితికే చేరుకోలేదు. ఆ స్వాతంత్ర్యం రావటానికి

**నేను నా ప్రయత్నంలో ఓడిపోతే నీలాగే అన్నీ అప్పచెప్పి ఆనందపడటానికి ప్రయత్నం చేస్తాను. నెగ్గితే మరి విజయగర్వంతో నీ దగ్గర, నీ పక్క సీట్లో వుంటాను. లేకపోయినా వస్తాననుకో కానీ అప్పటికీ నేను "గర్వపడాలేమో?"**



మరికొన్ని యుగాలు పడుతుందో. ఒక్కోసారి మన అమ్మమ్మలే నయం అనిపిస్తుంది. అలిగో మారాంచేసో, తలుపు చాటునుండీ కనుసైగ చేసో వారి కోరికలు వాళ్ళు తీర్చుకునే వాళ్ళు. మనం అలా కూడా చేయలేం. అలగటం, మారాం చేయటం -చదువుకున్నాం కాబట్టి అవి చిన్నతనంగా అనిపిస్తాయి.

కనుసైగ చేస్తే పట్టించుకునే స్థితిలో వాళ్లు వుండరు. అంత తీరిక మనకు వుండదు. అలా అని ఏ అమెరికా అమ్మాయిలాగానో "నేను నిన్ను లెక్క చేయను" అని తలెగరేయలేం. చూడు మన పరిస్థితి!

ఏంటీ? ఇవన్నీ విపరీతమైన ఆలోచనలుగా కనిపిస్తున్నాయా? అయివుండొచ్చు ఎందుకంటే నీ దృష్టిలో స్వేచ్ఛ, వ్యక్తిత్వ గౌరవం అంటే నీకు అర్థాలు వేరై వుండవచ్చు. నాకు తెలిసిన వాటి అర్థాలు మాత్రం నేను అనుకుంటున్నవే. ఇవి నాకు తప్ప వేరెవరికీ వర్తించకపోవచ్చు. ఒక స్నేహితురాలిగా నీతో పంచుకుందామని రాస్తున్నాను. ఇవన్నీ చదివితే నీకేమనిపిస్తోందీ? నేను చెప్పనా మన నిర్ణయాలు మనం తీసుకొని, మన ఇష్టాలకు మనం ప్రాముఖ్యత ఇస్తే మరి కలిసి జీవించటం సాధ్యమేనా" అని కదూ? సంసారంలోనే సన్యాసిగా వుండొచ్చు అని చెప్తున్న ఈ రోజుల్లో, మన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ సంసార జీవితం సాగించలేమంటావా? ఆ ప్రయత్నంలోనే వున్నాను నేనిప్పుడు. అందుకే కొన్నాళ్ళ పాటు శెలవు తీసుకున్నాను. లాంగ్ లీవ్ పెడుతున్నాను. ఎన్నాళ్ళో కాదు. ఒక రెండు నెలలు. నేను నా ప్రయత్నంలో ఓడిపోతే నీలాగే అన్నీ అప్పచెప్పి ఆనందపడటానికి ప్రయత్నం చేస్తాను. నెగ్గితే మరి విజయగర్వంతో నీ దగ్గర, నీ పక్క సీట్లో వుంటాను. లేకపోయినా వస్తాననుకో కానీ అప్పటికీ నేను "గర్వపడాలేమో?" మరి మంచి భార్య అని అనిపించుకుంటున్నందుకు.

అన్నట్టు చెప్పటం మర్చిపోయాను. ఆ స్కూలు టెక్ట్స్ రాసే ప్రొఫెసర్ గారికి కూడా ఒక ఉత్తరం. వారు రాసే పుస్తకాలు రేపటితరానికి రాసేవి. అవి వాళ్లని మార్చి కొత్త ప్రపంచాన్ని అంటే రేపటి ప్రపంచాన్ని సృష్టించేలాగా వుండాలి కానీ అదే పాత బాటలో నడవటం నేర్పించకూడదు అని రాశాను. ఇప్పటికే చాలా చెప్పి విసిగించేశానేమో కదూ ! ఉంటాను మరి.

ఎప్పుడూ నీ ఆనందాన్ని కోరుకునే-

సంధ్య

## గాలిపటం గురించి తెలుసా?

చైనాలో గాలిపటాలను ఎగరవేయడం చాలా ముఖ్యమైన క్రీడ. క్రీ.పూ. 400 సం.లో గ్రీస్ దేశపు సంగీత విద్వాంసుడు 'ఆర్కిటాస్' మొదటిసారిగా గాలిపటాన్ని ఆకాశంలోకి ఎగురవేశాడు.

* అజబా అనే శాస్త్రవేత్త ఒకే దారంపై 4,128 గాలిపటాలను ఎగురవేశాడు. ఇండియాకు చెందిన 10మంది విద్యార్థులు 16,538 మీటర్ల పొడవుగల దారంతో 19 గాలిపటాలను ఎగురవేశారు. అవి 11 కిలోమీటర్ల ఎత్తు ఎగిరాయి.

* ప్రొ.ఫిలిప్.ఆర్. కంజ్, జె.పి.కంజ్ అనే ఇద్దరు అమెరికన్లు 1967లో గాలిపటాన్ని 28వేల అడుగుల ఎత్తువరకూ ఎగురవేశారు.

## ఉల్లి చేసే మేలు ఏమిటో తెలుసా?



సాధారణంగా వంటకాల్లో వాడే పదార్థాలు ఆరోగ్యానికి ఎంత ఉపయోగకరంగా వుంటాయో తెలియకుండానే వాడుతుంటాం. శాస్త్రీయ పరిశోధనల్లో వాటి విశేష గుణాలు కనిపెట్టి ప్రకటించినప్పుడు ఆశ్చర్యం కలుగుతుంది. వాటిలో గార్లిక్‌గా పిలిచే వెల్లుల్లి, ఎల్లిపాయ, చిన్న ఉల్లి విశేషమైనది. 'ఉల్లి చేసే మేలు తల్లికూడా చేయదు' అన్న నానుడి అందరికీ తెలిసిందే. 1900 నుండి 1925 వరకు దీన్ని జీర్ణకోశవ్యాధులకే కాకుండా, ఊపిరితిత్తుల వ్యాధులకు, క్షయవ్యాధికి యాంటీ బయాటిక్స్ విరివిగా లభ్యంకాని రోజుల్లో ప్రత్యామ్నాయంగా ప్రధాన ఔషధంగా ఉపయోగించేవారు. దీని తైలాన్ని, పొడిని, లేపనం, కషాయంగా వివిధ రూపాల్లో ప్రయోగించేవారు. దీని తైలం కొంచెం ఎక్కువే. మార్కెట్లో 'గార్లిక్ పెరల్స్'గా దొరుకుతోంది. చిన్నపిల్లలకు తరచుగా జలుబుచేసి నలతగా వుండేవారికి ఆరునుంచి పది వెల్లుల్లి రేకలు మెత్తగాచేసి 100 మి.లీ. పాలు, 100 మి.లీ.నీరు కలిపి పాలు మిగిలేవరకు మరిగించి తాగించాలి. పంచదార కలపకూడదు. ఆకలికి, జీర్ణశక్తికి అన్ని వయసులవారికి ఎంతో ఉపయోగకారి. వేడి అన్నంలో నాలుగు నుంచి ఆరు పాయలు రోజూ తింటే సోరియాసిస్ వంటి చర్మవ్యాధులు మాయమవుతాయి. కీళ్ళ వ్యాధులకు కూడా ఉపయోగకారి. గజ్జి, చిడుములకు వెల్లుల్లిని ఆవనూనెలో వేయించి రాస్తే తగ్గుతాయి.

– డా॥ధేనువకొండ శ్రీరామమూర్తి

## ద్వాదశముఖి రుద్రాక్ష

శ్లో॥ ద్వాదశాస్యోహి రుద్రాక్షః సాక్షాదేవః ప్రభాకరః!
రుద్రాక్షం ద్వాదశాస్యన్తు ధాయేత్కంఠ దేశతః!!
గతాంవధం, నరవధం, మహారత్నం హరన్తియే
వశ్యన్తి తాని పాపానిచ వక్త్ర ద్వాదశ ధారణాత్
ఆదిత్యాశ్చైవతే సర్వే ద్వాదశైవ వ్యవస్థితః!!

సర్వ జీవ చైతన్యకారకుడు, సృష్టి కారకుడు, సకల చరాచర జీవరాశులందు అగ్నిరూపంలో నుండి ఉత్పత్తి తత్వము తానే అయినవాడు, ప్రపంచంలోని సకల దోషాలను, పాపాలను తాను గ్రహించి అందరినీ పవిత్రుల్ని చేసేవాడు, యజ్ఞరూప హవిస్సులను ఆయా దేవతలకు వాహకుడై అందించేవాడు అయిన ప్రత్యక్షదైవం శ్రీ సూర్యభగవాని పన్నెండు తత్వాలకు ప్రతీక ఈ ద్వాదశముఖి రుద్రాక్ష.

శ్లో॥ నచోరాగ్ని భయం తస్య రాచ వ్యాధిః ప్రజాయత్!
అర్థవాన్ సుభగశ్చైవ దరిద్రశ్చాపి యోనరః!!
హస్తశ్వ మృగమార్జాలా మహిషః శూకరా స్తథా!
శ్వానదంష్ట్రి శృగాలాశ్చ న బాధాన్తే కదాచన!!

ఈ రుద్రాక్ష ధారణ వల్ల అగ్నిభయం, రోగభయం దారిదాపులకు చేరవని, ఎంత దరిద్రంలో వున్నవారికైనా ఎంతోకొంత సంపద కలుగుతుందని పై శ్లోకార్థం. ఏనుగు, గుర్రం మొదలైన వాటివల్ల కోరలుగల జంతువులైన నక్క, కుక్క మొదలైనవాటివల్ల ప్రమాదం ఉండదని తాత్పర్యం. భావార్థం తీసుకుంటే ఏనుగు అనగా అనవసర వ్యయం, గుర్రం అనగా ఆవేశ, వేగ నిర్ణయాలు వచ్చే అనర్థాల్ని నివారిస్తుంది. కపటవేషాలు వేసేవారివల్ల, విశ్వాసంగా ఉండి మోసం చేసేవారివల్ల నష్టం రాకుండా చేస్తుంది.

ఈ రుద్రాక్షనే "కామ రుద్రాక్ష" అంటారు. అనగా ఎవరు ఏ అభీష్ఠం లేక కోరికతో ఉంటారో, ఆ కోరికను తీర్చటానికి ఉపయోగపడుతుంది. రాజకీయాలలో, ప్రభుత్వ సంబంధ అన్ని శాఖలలో ఉన్నవారు తప్పనిసరిగా ధరించవలసిన రుద్రాక్ష. జాతకంలో రవి అనుకూలంగా, వ్యతిరేకం వున్నా ఈ రుద్రాక్ష ధరించడం మంచి ప్రయోజనాన్నిస్తుంది. ఉద్యోగ ప్రయత్నంలో వున్నవారు, వున్నతి కోరేవారికి ఈ రుద్రాక్ష ప్రభావం అనేకవిధాలుగా పనిచేస్తుంది. ఆరోగ్యం, ఉన్నత భావ సంపద, సమున్నత లక్ష్యపరిధి అందిస్తుంది. అపమృత్యు దోషం, ఆకస్మిక గండాలు, కష్టాలు, నిరాశ, నిస్పృహాలను తొలగిస్తుంది. దీన్ని కంఠానికి, చెవులకు ధరించవచ్చు.

– డా॥ ఆమంచి బాలసుధాకరశాస్త్రి

జూన్‌లో ప్రారంభం
అద్భుత వేద, జ్యోతిష వైజ్ఞానిక మాసపత్రిక
**మహర్షి కాలజ్ఞానమ్**
డా॥ ఆమంచి బాల సుధాకరశాస్త్రి సంపాదకత్వంలో ఎన్నో రహస్యములు, నిత్య జ్యోతిష విజ్ఞానముతో 1 సం॥ చందా=100/-
**శ్రీమహర్షి రుద్రాక్ష & నవరత్న ఎంపోరియం**
నెం.-13, గాయత్రి టవర్స్, గాయత్రి టవర్స్‌వద్ద, విజయవాడ-2 ఫోన్: 0866- 570199, 663335
బ్రాంచి: 6-3-354/10, హిందీనగర్, పంజాగుట్ట - హైదరాబాద్, ఫోన్: 040- 6636686, 6636696
ఏజన్సీకై సంప్రదించండి: సెల్: 98490-17959